## శ్రీవిద్యా ఆసుపత్రిలో అరుదైన డియుబి శస్త్రచికిత్స

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీవిద్యా ఆసుప త్రిలో ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన రోగి కందుల శ్రీలత (42) కి అరుదైన డియుబి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. శ్రీవిద్యా ఆసుపత్రి సీఈఓ డాక్టర్ దాసారపు శ్రీనివాస్, డాక్టర్ విద్యావర్ధిని, రిటైర్డ్ సివిల్ సర్జన్ డాక్టర్ పానపాటి ప్రసాద్, లాప్రోస్కోపీ బృందం ఈఅరుదైన ఆపరేషన్‌ను నిర్వహించారు. గర్భాశయంలో గడ్డ, కడుపునొప్పితో (డిస్ఫంక్షనల్ యుటెరైన్ బ్లీడింగ్) సమస్యతో ఆసుపత్రిలో చేరిన రోగికి ఆధునిక ఆర్మోనిక్ లేజర్ ద్వారా ల్యాప్రోస్కోపిక్ కేంద్రంలో వెసెల్, షీరర్‌తో లాపరోస్కోపిక్‌గా శస్త్రచికిత్స విజయవంతంగా చేశారు. ఘట్‌కేసర్ ప్రాంతంలో ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సను మొదటిసారిగా చేశామని రోగి ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. కోత, కుట్టు లేకుండా ఆధునిక పరికరాలతో ఆపరేషన్ చేశామని రోగికి ఇబ్బంది లేకుండా త్వరగా కోలుకుంటుందని వైద్యులు తెలియజేయగా తన ఆరోగ్యం బాగా చేసిన వైద్యులకు రోగి శ్రీలత కృతజ్ఞతలు తెలియజేశారు.




రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్

వార్త


## గంజాయి విక్రేత అరెస్టు

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:** నిషేధిత గంజాయిని సేవిస్తూ అమ్మకాలు జరుపుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గాంధీనగర్‌లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన సమాచారం మేరకు ఓ వ్యక్తి సాయంత్రం గంజాయి అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. అతని వద్ద ఉన్న 1100 గ్రాముల గంజాయిని స్వాధీన ం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడు నీతూలిమా (24) ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా దుమిరి నేలి పోస్ట్, కాస్పాడు గ్రామానికి చెందిన వాడు కాగా బ్రతుకుదెరువు కోసం ఘట్‌కేసర్ గాంధీనగర్‌కు వచ్చి కూలీ పనిచేసుకుంటున్నాడు. గంజాయిని ఇతరుల నుంచి కొనుగోలు చేసి సేవించడంతో పాటు గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచి అ క్రమంగా విక్రయిస్తున్నాడని గంజాయిని, సెల్‌ఫోన్‌ను సా ్వధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## అంకితభావంతో పనిచేయాలి

### నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

.. జిల్లా ఎస్పి కే.నారాయన్‌రెడ్డి



గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి కే.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీసులు మరింత అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డిసూచించారు. బుదవారం ఎస్పి నారాయన్‌రెడ్డి పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను, సిబ్బంది పనితీరు, వసతులు,పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో ఎస్పి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులు చేధించాలనిఅన్నారు. ప్రజలతో సత్సంబందాలు కలిగియుండాలనిసిబ్బందికి దిశానిర్ధేశం చేశారు. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశం పోలీసుస్టేషన్ పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మరింత జవాబుదారిగా ఉండేలా చూడటమని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో తాండూరుడిఎస్పి బాలక్రిష్ణరెడ్డి, రూరల్ సిఐ నగేష్, ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## చెంచులకు 10వేల ఇందిరమ్మ ఇళ్ళు కేటాయింపు

-కాంగ్రెస్ ఎంపి మల్లురవి



ఆమనగల్లులో మాట్లాడుతున్న ఎంపి మల్లు రవి

**ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో చెంచులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఎంపి మల్లు రవి అన్నారు. చెంచుల అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చెంచులకు 10వేల ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించినట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం టిపీసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మండ్లి రాములుతో కలిసి ఎంపి మల్లురవి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ రాజ్యంలో గిరిజనులు, చెంచుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతిస్తుందని చెప్పారు. రూ. 12,600కోట్లతో ఇందిరగిరి, సౌర జలవికాసం వంటి పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ఎంపి రవి తెలిపారు. మే18న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని మన్ననూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లి మీదుగా మన్ననూర్ పర్యటన చేయనున్నారని వివరించారు. గత ప్రభుత్వం చెంచు, గిరిజనుల అభివృద్ధిని విస్మరించడంతో వారు పూర్తిగా నిరాధరణకు గురయ్యారని ఆరోపించారు. పోడు భీములు పొందిన రైతులు సాగునీరు లేక అవి బీడు భూములుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వం ఆలోచించి జలగిరి పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నట్లు ఎంపి వివరించారు. అందుకు కార్యాచరణ రూపొందించిందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపాలిటి పార్టీ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఖాదర్‌ఖాద్రి, రాఘవేందర్, కోట కృష్ణయ్య, చంద్రయ్య, బికుమాండ్ల రమేశ్, అంజినాయక్, కృష్ణ, కిషన్ తదితరులు ఉన్నారు.

## సేంద్రీయ ఎరువులతో రైతులకు అధిక దిగుబడి



**మొయినాబాద్, మే14, ప్రభాతవార్త** : రైతులు సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడి లాభం వస్తుందని, రైతులతో ప్రో.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటి శాస్త్రవేతలు రైతులకు తెలియజేశారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమం నిర్వహించారు, ఈకార్యాక్రమానికి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిధ్యాలయం నుండి పిజెటిఎస్ఎయూ నుండి. డా. చిరంజీవి, ఎడిఎ. బిజె. సురేష్‌బాబు, ఉద్యనవన అధికారి డి. కీర్తి కృష్ణ, హజరయ్యారు, రైతులతో మాట్లాడుతూ వారికి కావాల్సిన సలహాలు తెలియజేశారు, రైతులకు మేలు కరంగా ఉండే విధంగా యూరియా ఎరువులు, పురుగు మందుల సమర్ధ వినియోగంపై అవగాహన కల్పించారు, దింతో సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు మట్టిలోని పోష్టిక విలువలను పెంపోందించవచ్చని వివరించారు, పిజెటిఎస్ఎయూ నూతన వంగడాలను వాటి లభ్యత వివరాలను అందించారు, వ్యవసాయ అధికారులు పంట మార్పిడి ప్రాముఖ్యత సేంద్రీయ వ్యవసాయ ప్రయోజనాలు మరియు పచ్చి ఎరువుల వినియోగం ద్వారా భూమి సారాన్ని పెంచడం పై అవగాహన కల్పించారు, ఉద్యానవన అధికారి అయిల్ ఫామ్ సాగు పద్దతులు అలాగే సంబంధిత రాయితీల వివరాలను తెలిపారు, రైతులకు నాణ్యమైన విత్తనాలలభ్యతకు సంబంధించిన సమస్యలు మరియు పచ్చి ఎరువు విత్తనాల లభ్యతపై చర్చించారు, ఈ కార్యాక్రమం ద్వార రైతుల మధ్య సాంకేతిక అవగాహన పెంచుతూ వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి దోహదపడుతుందన్నారు, ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ,ఎడిఎ బిజె సురేష్ బాబు, ఉద్యనవన అధికారి డి. కీర్తి కృష్ణ, ఎఈవో సునీల్ కుమార్, మాజి సర్పంచ్ రాములు, పంచాయితీ కార్యదర్శి శివకుమార్, గ్రామ రైతులు పాల్గోన్నారు,

# గడువులోపు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలి

### రెవెన్యూ గ్రామసభల ద్వారా అర్జీలు స్వీకరణ
### -నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం
### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ధారూరు, మే14,ప్రభాతవార్త:** దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియలు చేపట్టి వారం రోజుల్లో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావు లేకుండా రెవె న్యూ బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, నిర్ణీత గడువులోపు దరఖాస్తుల ు పరిశీలన, విచారణ పూర్తి చేయాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కెరెల్లి, కుక్కింద గ్రామాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవె న్యూసదస్సు నుసందర్శించారు. ఈ సందర్భంగారైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భూ సమస్యల పరిష్కారానికి రెవె న్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా నుంచి ధారూర్ మండలానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవె న్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికిచర్యలు తీసుకోవడం జరుగు



దరఖాస్తులు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్



:రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

తుందన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల నుండి దరఖాస్తుల ు స్వీకరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ు క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రెవె న్యూ బృందాల ను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తుల ు ప్రభుత్వ మార్గదర్శకాల ు తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అ ుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. రెవె న్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియల ు నిర్వహించగల్గుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవె న్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాల ు సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అ ుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియ ు పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసుచంద్ర, తహసీల్దార్ లు దీపక్, శ్రీనివాస్, సజీదా బేగం, నెమత్ అలీ, వెంకటేశ్వరి, సంధ్య, రైతులు, డిప్యూటీ తహసిల్దార్ విజయేందర్, సంబంధిత

# కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే రైతుసంక్షేమం

### మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్,బాల్‌రాజ్



వడ్ల కొనుగోలు కేంద్రల వద్ద మాజీ ఎమ్మెల్యేలు

**రంగారెడ్డి అర్బన్,మే14,ప్రభాతవార్త:**-రైతుల సంక్షేమం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు ప్రభుత్వం హయాంలోనే కొనసాగిందని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతు భరోసా.. రైతు ప్రీమియం చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల్లో ఓడించాలి ఎక్కువాయిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజ్ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు తెలంగాణ తొలినాళ్లలో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర తొలి ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ఏర్పడ్డ పదేండ్ల ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా రైతు రాజుగా బతికాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలను ఎగనామం పెడుతున్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు. బుధవారం కడ్తాల్ మండలంలోని కడ్తాల సింగల్ విండో సబ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎక్కువాయి పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను సంతృప్తి పరుస్తూ పరిపాలన కొనసాగించిందని ఈ ప్రభుత్వం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు మంగళం పాడే దిశగా వ్యవహరిస్తుందని అన్నారు. మూడు పంటలకు రైతు భరోసా అందిస్తూ రైతులను ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని జయపాల్ యాదవ్ గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 22 వేల కోట్లు రైతులకు భరోసా కింద అందించాల్సి ఉండగా కేవలం మూడు నాలుగు ఎకరాలతో సరిపెట్టుకొని రూ. 5, వేల కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని జయపాల్ యాదవ్ ఆరోపించారు. అదేవిధంగా రైతన్నల కోసం గత ప్రభుత్వం రైతు భీమా ప్రవేశపెట్టడం జరిగిందని ఎవరైనా రైతు మృతి చెందితే అతని కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందివ్వడం జరుగుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భీమాకు సంబంధించిన ప్రీమియం కట్టలేదని ఆయన ఆరోపించారు. ప్రపంచ దేశాలు తెలంగాణ రైతులను గుర్తించే విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగించారని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కోరారు. కడ్తాల్ మండలంలోని ఎక్కువా యిపల్లి గ్రామంలో 5000 ఎకరాల పంట నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ. 30 వేల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని జయపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహా భారతమ్మ, మాజీ వార్డ్ మెంబర్ బిక్షపతి, నాయకులు బాలయ్య, యాదయ్య, మహేష్, వీరేష్, వంశీ యాదవ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో జాప్యం జరగరాదు: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**ధారూరు, మే 14, ప్రభాతవార్త:** కొ నుగోలు కేంద్రం వద్ద ధాన్యం సేకరణలో జాప్యం జరగరాదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొ నుగోలుకేంద్రాన్ని పరిశీలించారు.

ఈసందర్భంగాకలెక్టర్‌మాట్లాడుతూ,కొ నుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొ నుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గా ను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణ ను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వల ను పరిశీలించారు.

రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి సెంటర్ నిర్వాహకుల ు వివరాలు అడిగి తెలుసుకుని రికార్డుల ు పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతుల ు పలకరించి, కొ నుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యంఅమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో జాప్యం జరుగకూడదన్నారు. కొ నుగోలు కేంద్రాల ఎట్టి పరిస్థితుల్లో నూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాల ు పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకుల ు ఆదేశించారు. కొ నుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వల ుదిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొ నుగోలు ప్రక్రియ ు సమర్ధవంతంగా నిర్వహిస్తూ దాదాపుగా తుది దశకు చేర్చారని, ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అ ుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని హితవు పలికారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

**-ఆవుసుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ు పరిశీలించిన కలెక్టర్..**

ధారూర్ మండల పరిధిలోని ఆవుసుపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ప నుల ు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు మంజూరైన వారి వద్ద అధికారులు వచ్చి ముగ్గు వేసిన తర్వాత ప నులు ప్రారంభించాలని, అంతకుముందే ఇల్లు ప నులు ప్రారంభిస్తే వాటికి ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రావని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి బిల్లులు మంజూరు చేయాలని సూచించారు. వారితో పాటు అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, ఎంపీడీవో నరసింహులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## సందీప్ కుటుంబానికి ఎమ్మెల్యే రూ.3 లక్షల సాయం



..జవాన్ సందీప్ తల్లి శోభకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మే14,ప్రభాతవార్త:** తెలంగాణ-చత్తీస్‌ఘడ్‌ల సరిహద్దులో మావోయిస్టులు పేల్చిన మందుపాతరకు అసువులు బాసిన గ్రేహౌండ్స్ ఏఆర్ కానిస్టేబుల్ తిక్క సందీప్ కుటుంబానికి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిరూ.3లక్షలఆర్థికసాయంచేశారు ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌లోని సందీప్ ఇంటికి బుధవారం వచి ్చన ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంసభ్యులను పరామర్శించారు. సందీప్ తల్లి శోభ మున్సిపల్ పారిశుద్య కార్మికురాలుగా పనిచేస్తుండగా ప్రేమవివాహం చేసుకున్న భార్య పావని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. తమ్ముడు సన్నీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా సందీప్ ఇద్దరు అక్కల వివాహాలుచేశాడు. ములుగు జిల్లావాజేడుకర్రెగుట్టల అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి సందీప్ మృతిచెందాడు.

ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిఅంత్యక్రియలకుహజరు కాకపోవడంతో బుధవారం కుటుంబాన్ని పరామర్శించి రూ.3,00,000ల ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా సకాలంలో వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తామని మల్లారెడ్డి తెలిపారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసిమేకలనర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి,బండారి అంజనేయులు,కొమ్మిడిఅనురాధరాఘవరెడ్డి,షేక్‌జహంగీర్, బేతాలనర్సింగ్‌రావు, నాయకులు ఎర్రోల్ల సత్యనారాయణ, రొడ్డ యాదగిరి, అబ్దుల్ అజీజ్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, అబ్బగోని నాగరాజుగౌడ్,పల్లె విజయ్‌గౌడ్, రాధాకృష్ణారెడ్డి, బిలిజి సదానందం, సద్దాం, ఎండి.నజీర్, బోగ అర్జున్, బబ్బూరి శ్రీనివాస్, మొల్గురం జంగయ్య, పోచయ్య, శ్రీరాములుగౌడ్, లక్ష్మయ్య, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ సమస్యలు పరిష్కరించండి

**-ఎమ్మెల్యే మర్రికి సుభాష్‌నగర్ వాసులు వినతి**



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న బస్తీ వాసులు

**అల్వాల్, మే 14 ప్రభాతవార్త:** బస్తీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సుభాష్‌నగర్ బస్తీ వాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. మంగళవారం ఎమ్మెల్యేను కలిసిన వారు యుజిడి పునర్దరణ పనులు చేపట్టాలని కోరారు. సుభాష్‌నగర్‌కు సంబంధించిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనీల్ కిషోర్, ప్రభాకర్, ప్రసాద్, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

### సనాతన ధర్మం పరిరక్షణ కోసం హనుమాన్ చాలీసా పఠనం



హనుమాన్ చాలీసాలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ

**అల్వాల్, మే 14 ప్రభాతవార్త:** దేశ శ్రేయస్సు, సనాతన ధర్మం పరిరక్షణ, లోక కళ్యాణం కోసం మంగళవారం హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. ఓల్డ్అల్వాల్ సూర్యనగర్‌లోని బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ విచ్చేశారు. దేశం, సనాతనాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ స్వామీజీ పేర్కొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి రూ.లక్ష విరాళం



గౌలిదొడ్డి కేశవనగర్ కాలనీ ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళంగా ఇస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత గొల్ల నాగేష్ యాదవ్.

**నార్సింగి, మే 14 ప్రభాతవార్త :** దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించే అవకాశం నాకు లభించడం పూర్వ సుకృతమని మాజీ ఎంపిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గౌలిదొడ్డి కేశవనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకు నాగేష్ యాదవ్ రూ.లక్ష ఆర్థిక సహాయంను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల చల్లటి చూపు వల్లనే ప్రజలందరూ సుఖ,శాంతులతో ఉన్నారన్నారు. అమ్మవార్ల ఆలయాలను నిర్మించే అవకాశం అందరికి లభించదని, గ్రామ దేవతల కరుణా,కటాక్షాలు ఉన్న వారే ఈ ఆలయాలను నిర్మిస్తారన్నారు. ఇలాంటి పుణ్య కార్యంలో నాకు భాగస్వామ్యం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. మనస్ఫూర్తిగా, భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలను కొలిచిన వారికి తప్పకుండా అమ్మవార్లు ఆశీర్వదిస్తారని, చేపట్టిన కార్యాలన్నింటిని ఫలప్రదం చేస్తారని నాగేష్ యాదవ్ వివరించారు. ధర్మ పరిరక్షణకు దేవాలయాల నిర్మాణం చాలా అవసరమని, నేటి యువతరంను ఆధ్యాత్మికత వైపుకు తల్లిదండ్రులు, పెద్దలు మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్లమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధుల బృందం రూ.లక్ష విరాళంను అందజేసిన నాగేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేయించిన పుసుపు, కుంకుమలు అందజేసి వెళ్లారు.

## 28న వనపర్తిలో 'జనభేరి' పేరిట బహిరంగ సభ



జనభేరి' భారీ బహిరంగ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాచాల యుగంధర్‌గౌడ్

**సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై ఈ నెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'జనభేరి' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ జనభేరికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వనపర్తి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత 15 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో కేసులు తమపైన పెట్టినప్పటికి వాటిని ధైర్యంగా ఎదుర్కొని అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా ప్రజా సమస్యలే పరిష్కారం అన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల మార్నింగ్ వాక్ నిర్వహించామని విశేష స్పందన లభించిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమగ్ర కులగణన చేపట్టి బిసిలకు రిజర్వేషన్‌లు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.

### లక్డీకాపూల్‌లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కాంస్య విగ్రహ ఏర్పాటుకు జిహెచ్‌ఎంసి నిర్ణయం

**హైదరాబాద్, మే 14,ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి, దివంగత కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. లక్డీకాపూల్‌లోని మెట్రో స్టేషన్ సమీపంలోని చౌరస్తాలో తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం బిడ్‌లు ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ ప్రకటించింది. 450కిలోల బరువైన విగ్రహం, దాన్ని ఏర్పాటు చేసేందుకు పీఠం, విగ్రహం తరలింపు, నిర్ణీత ప్రాంతంలో క్రేన్ ద్వారా ఏర్పాటు వంటివి ఎంపికైన ఏజెన్సీ చేయాల్సి ఉంటుంది. విగ్రహంలో ఏ మెటీరియల్ ఎంత వాడాలి? ఎంత మందం ఉండాలి? తదితర వివరాలు టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. జూలై 4న రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలని భావిస్తున్నారు. ఆలోపు విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు.. ఆ ప్రాంతంలో సుందరీకరణ పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాల్లో ప్రజాభవన్‌లను నిర్మించాలి : బిఆర్‌ఎస్

**- డిఫెన్స్ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మించాలని డిమాండ్**

**నార్సింగి, మే 15 ప్రభాతవార్త :**
ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా, భావి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా ప్రజా భవన్‌లు నిర్మించాలని బిఆర్‌ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా బుధవారం అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్-4లో బిఆర్‌ఎస్ నాయకుల బృందం పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉండడంతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నా పెద్ద సంఖ్యలో కుక్కలు వీధుల్లో తిరుగుతుండడం విచారకరం. వీధి కుక్కల కోసం షెల్టర్‌హోమ్స్ నిర్మించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లను నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరుతున్నామన్నారు. అల్కాపూర్ టౌన్‌సిప్ నుంచి నార్సింగి రోడ్డుకు వెళ్లే రోడ్డును వేయకుండా డిఫెన్స్ అధికారులు అడ్డు పడుతున్నారని, ఈ లింక్‌రోడ్డు వేయించేలా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని, దూర భారం కూడా తగ్గుతుందని తెలిపారు. అల్కాపూర్ కాలనీలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ఇక్కడి ప్రజలు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. జల మండలి అధికారులు స్పందించి అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కుంభగల్ల ధన్‌రాజ్, గుట్టమీద నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సంఘం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, భానుచందర్, ఆరిఫ్ మహ్మద్, శ్రీధర్, షేక్ ఆరిఫ్, సుమ నళిన, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ అల్కాపురి కాలనీ రోడ్ నెంబర్-4 లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న బిఆర్‌ఎస్ నాయకుల దృశ్యం

## మల్లాది రామకృష్ణశాస్త్రి సాహితీ విశ్వవిద్యాలయం

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:** మల్లాది రామకృష్ణశాస్త్రి రచనలు సంప్రదాయం ఆధునికత కలబోతగా చక్కని భాష పద ప్రయోగం పాఠకులలో ఆసక్తి కలిగించే విధంగా ఉంటాయని హాస్య అవధాని ప్రముఖ జర్నలిస్ట్ శంకర నారాయణ అన్నారు. అయన గొప్ప సాహితీ విశ్వవిద్యాలయం అని అభివర్ణించారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని గుండవరపు హెనుమంత రావు కళా వేదిక పై ఎందరో మహనుభావులు మధురస్మృతులు కార్యక్రమ పరంపర లో భాగంగా విఖ్యాత కవి పండితులు మల్లాది రామ కృష్ణ శాస్త్రి యాదిలో పేరిట సంస్మరణ సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శంకరనారాయణ మాట్లాడుతూ మల్లాది రామకృష్ణ శాస్త్రి దేశ భాషలే కాక విదేశీ భాషలు జర్మనీ ,ఫ్రెంచ్, రష్యన్ వంటి భాషల్లో నూ సాధికారత కల బహు భాషా విజ్ఞాని అని చెప్పారు అయన రచించిన కథలు తెలుగు భాష కు ప్రామాణికం గా నిలుస్తాయనీ పేర్కొన్నారు జీవిత మంతా జ్ఞాన సంపద కోసం కృషి చేసిన రామకృష్ణ శాస్త్రి అత్యంత నిరాడంబర జీవితం గడిపారనీ గుర్తు చేసారు సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ రామ కృష్ణ శాస్త్రి సినీ పాటలను రాసినా రాసి లో తక్కువ కానీ వాసి కెక్కినవి అని చెప్పారు. రహస్యం సినిమాలో గిరిజా కళ్యాణం, కన్యా శుల్కంలో చిటారు కొమ్మన మిఠాయి పొట్లం చేతి కందది అని వ్యంగ్య ధోరణిలో తిరుమల గిరి వాసా నిత్య మంద హసా అంటూ భక్తి పాటలలో తెలుగు నుడికారం ఉట్టి పడుతుందని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నతికి కారకులైన మల్లాది వంటి వారిని గుర్తు చేసుకోవటం ఆనందం కలిగిస్తుందన్నారు. వేదిక పై గాయకులు శ్రీమణి, ధారా సుబ్రహ్మణ్యం, వందే భారత్ సినీ నిర్మాత దర్శకుడు మల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న హాస్య అవధాని ప్రముఖ జర్నలిస్ట్ శంకర నారాయణ

## 20న దేశవ్యాప్త సమ్మెలో బహుజన కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలి

**-బహుజన వామపక్ష కార్మిక సంఘాల జెఏసి రాష్ట్ర సదస్సు పిలుపు**

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:**
మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవనం రాష్ట్ర సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆయాన డిమాండ్ల సాధన కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భారత బహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పునసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ ప్రసాద్,టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు డి.రాజేష్,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు, మల్లేష్, రాష్ట్ర,నాయకులు,యకయ్య,టీ.ఎఫ్ ,టీయూ, రాష్ట్ర, ప్రదాన కార్యదర్శి,యస్,ఖాలీల్,రాష్ట్ర నుపాధ్యక్షులు, యదగిరి,టీ,యస్,కే,పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,, యస్,ప్రభాకర్,కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం, వెంకటయ్య,టీ,వి,వి,యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర, అధ్యక్షులు, డోలక్,యాదగిరి, పి,వి,కే,వి,రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి,ఐ,ఎఫ్, టీయూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్, గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, కళాకారులు పాటల ద్వారా ఉత్తేజం ఇంపారు,



ప్రసంగిస్తున్న బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

## నేత్రపర్వంగా సాగిన శ్రీవారి హంసవాహన సేవ

**చిక్కడపల్లి, మే 13 ప్రభాతవార్త:**
చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీనివాసుడు హంసవాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. పాంచరాత్రాగమ శాస్త్రోనుసారంగా క్షేత్రసాంప్రదాయంగా అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, ఈవో, సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ ఆధ్వర్యంలో జపహోమ, పూజ, అర్చనాది సేవలతో ధార్మిక ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉత్సవాల్లో భాగంగా సుప్రభాతసేవ, బిందె తీర్థం, హవనము, బలిహరణము, బాలభోగము, మంత్రపుష్పం, తీర్థప్రసాదాన్ని భక్తులకు అందించారు. అనంతరం మహానివేదన, మంత్రపుష్పం పూర్తయిన తర్వాత వేదపారాయణము, ద్రావిడ ప్రబంధము భేరిపూజ, మహానివేదన అనంతరం వాహన సేవ జరిగింది.

### నేడు గజవాహనసేవ



హంసవాహన సేవలో స్వామివారు

కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గజవాహనసేవ ఉంటుందని ఆలయం అలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో, సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ వివరించారు. ఉదయం సుప్రభాతసేవ, పుణ్యాహవాచనము, బిందెతీర్థము, హవనము, బలిహ రణం, బాలభోగము, మంత్రపుష్పము, పల్లకీసేవ, మహ నివేదన, వేదపారాయణాలు, ద్రావిడ ప్రబంధము ఉంటుంది.

### తాను ఎలాంటి భూ కబ్జాలకు పాల్పడలేదు

**-ఎమ్మెల్సీమల్కా కొమురయ్య**

**కంటోన్మెంట్,మే 14 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని సర్వే నెంబర్ 74లో ఉన్న స్థలాలను తాను కబ్జా చేసినట్లు కొందరు ఆరోపణలు చేయడం ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తలిపారు.బుధవారం మహేంద్రహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేంద్ర హిల్స్‌లో కొనసాగుతున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్, విద్యార్థుల క్రీడా మైదానం,పార్కింగ్ స్థలాలు ప్రభుత్వ నస్థలాలని కొందరు ఆరోపణాలు చేయడం సరైంది కాదన్నారు. ఈ స్థలాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచి కొనుగోలు చేసుకొని ఢిల్లీపబ్లిక్ స్కూల్ నెలకోల్పడం జరిగిందన్నారు. తనపై ఓర్వ లేక కొందరు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు.

### సంపులో వ్యక్తి మృతదేహం

**బేగంపేట మే 14,ప్రభాతవార్త**
డ్రైనేజీ సంపు పొంగి పొర్లుతుండటంతో మ్యాన్‌హోల్ మూత తీసి చూస్తే సంపులో పురుషుని మృతదేహం బయట పడిన సంఘటన మహంకాళీ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుం ది.ఇన్స్‌పెక్టర్ కె.పరుశురాం కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.భువనా టవర్స్ పక్కనే ఉన్న డ్రైనేజీ సంపు ఓవర్ ఫ్లో అవుతుండటంతో వారు ప్లంబర్ ఉమేష్‌కు సమాచారం ఇచ్చారన్నారు.సమస్యను తెల్సుకునేందుకు డ్రైనేజీ మ్యాన్‌హో ల్ మూతను తెరచి చూడగా లోపల సంపులో పురుషుని శవం ఉన్నట్లు గుర్తించాడన్నారు. వెంటనే సమాచారాన్ని మహంకాళీ పోలీసులకు ఇచ్చారన్నారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మ్యాన్‌హోల్ లో కుళ్లిపోయిన దశలో ఉన్న పురుషుని మృతదేహాన్ని బయటకు తీయించారు.వెంటనే పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.అతను ఎవరు ప్రమాద వశాత్తు లోపల పడిపోయా డా.లేక మరెక్కడైనా పడిపోయి ఇక్కడికి కొట్టుకువచ్చి అగిపోయా డా.లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి ఆచూకి తెల్సిన వారు మహంకాళీ పోలీసు స్టేషన్ కు గానీ డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని ఇన్స్‌పెక్టర్ పరుశురాం కోరారు.

## మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి

**-మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక**

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:**
మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. నిరసన తెలిపిన ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టును ఖండించారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని ఐద్వా కేంద్ర కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో .ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఆశాలత, అరుణ జ్యోతి, ప్రగతిశీల మహిళా సంఘం స్వరూప చైతన్య మహిళా సంఘం జయ, సావిత్రి, శ్రీదేవి, పి ఓ డబ్ల్యు సంధ్య, ఝాన్సీ, అనసూయ, హేమలత ఏఐఎంఎస్ఎస్, ఏఐడివైఓ, పి వై ఎల్ నుండి తేజ, రవి కృష్ణ గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ జానీ భాష, భారతి పిఓడబ్ల్యూ రచయిత బండారు విజయ ,మందారపు హైమావతి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక నిరసన కార్యక్రమంపై రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక దాడిని ఖండించింది. మహిళా సంఘాల నాయకులు మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని మార్కెట్ సరుకుగా మారుస్తున్నాయని, . దిగజారిన ఈ మార్కెట్ సంస్కృతి మన స్త్రీల మానమర్యాదలను ఏ మాత్రం పెంచబోవని ప్రజాసంఘాలుగా మేం భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, చేనేత పరిశ్రమకు చేయూత ఇచ్చేందుకు, పర్యాటక రంగం అభివృద్ధికి ఈ మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, . కానీ ఈ పోటీల నిర్వహణ వెనుకున్న అసలు ఉద్దేశ్యం, కాస్మొటిక్ కంపెనీల వ్యాపార ప్రయోజనమేనని, సౌందర్య సాధనాలకు మార్కెట్లో మరింత గిరాకీ పెంచడం, తద్వారా వేలకోట్ల రూపాయల లాభాలు సంపాదించేందుకు కాస్మొటిక్ కంపెనీలకు అవకాశం కల్పించడమేనని అభిప్రాయ పడింది. వరల్డ్ అందాలు పోటీలు జరుపుతున్న గచ్చిబౌలి స్టేడియం దగ్గర ప్రజాసంఘాలు నిర్వహించిన నిరసన ప్రదర్శనపై పోలీసులు అప్రజాస్వామికంగా దాడి చేశారని, . మహిళా, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తల చేతుల్లోని ప్లకార్డులు, జెండాలు లాక్కొని చింపివేయడంతో పాటు మహిళా నాయకులు, కార్యకర్తలను అభ్యంతరకరంగా లాగుతూ పోలీసు వ్యానుల్లోకి తోసివేశారని విమర్శించారు. అరెస్టు చేసిన ఉద్యమకారులను మిస్ వరల్డ్ అందాల పోటీల వేదికకు చాలా దూరంగా ఉన్న నార్సింగి, మొయినాబాద్, రాజేంద్రనగర్, గచ్చిబౌలి స్టేడియం పోలీస్ స్టేషన్‌లకు తరలించారన్నారు. ఐక్యవేదికగా ఏర్పడిన సంఘాల ప్రతినిధులు ఎవరూ కూడా మిస్ వరల్డ్ అందాల పోటీలను అపడానికి గానీ, స్టేడియం లోపలికి ప్రవేశించడానికి గానీ ప్రయత్నం చేయలేదని, అయినప్పటికీ వీరిందరినీ అరెస్ట్ చేశారన్నారు.



సమావేశంలో పాల్గొన్న మల్లు లక్ష్మీ, పిఓడబ్ల్యు నాయకులు సంధ్య తదితరులు

## సోషియా ఖురేషిని అవమానించిన మంత్రిపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్**

**సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త:** ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో కీలక పాత్ర పోషించి, తన శక్తి యుక్తులను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యాన్ని గడగడలాడించిన సోఫియా ఖురేషిని అవమానించిన బిజెపి మంత్రి విజయ్‌షాను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించి వెంటనే కఠినంగా చర్యలు తీసుకోవాలని అవసరమైతే జైల్లో పెట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ప్రధానిని డిమాండ్ చేశారు. యుద్ధంలో సోఫియా ఖురేషి ప్రదర్శిన విరోచిత పాత్రను దేశంలోని 140 కోట్లమంది భారతీయుల ప్రశంసిస్తుండగా మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రి విజయ్‌షా, సోఫియా ఖురేషిని అవమానించేవిధంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రమైన తప్పిదమని, వెంటనే ఆయనపైన చర్యలు తీసుకోవాలని బుధవారం నాడ్కిడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.

ఆదే విధంగా డిఫెన్స్ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ప్రభుత్వ విధానాలను, ప్రభుత్వ నిర్ణయాలను పత్రికలకు తెలియజేసి తన ధర్మాన్ని పాటిస్తే ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తులు విక్రమ్ మిశ్రీని ట్రోల్ చేమడం కూడా దేశ ప్రతిష్టతను దెబ్బతీస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించకపోవడం ప్రధాని చేతగాని తననానికి నిదర్శనమని విమర్శించారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదులు కాల్పుల్లో మరణించిన 26 మంది 15 మంది ముస్లింలు ఉన్నారన్న విషయాని ్న మరుగు పరచడం మోదీకి సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు.

## గాంధీనగర్ డివిజన్‌లో అండర్-14 క్రికెట్ టోర్నీ

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ లో ఈ నెల 16, 17 తేదీలలో డివిజన్ లోని 14 సంవత్సరాల లోపు పిల్లలకు అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి, "నీవీ చారిటబుల్ ట్రస్ట్" సౌజన్యం తో నిర్వహిస్తున్న ఈ టోర్నీ వేసవి సెలవుల్లో వున్న పిల్లలకు క్రీడల్లో ఆసక్తిని కలిగించడం తో పాటు గెలిచిన టీంలకు ప్రముఖుల చేతులమీదుగా నగదు బహుమతి,ట్రోఫీ లతో పాటు సర్టిఫికెట్లను అందచేయనున్నట్లు తెలిపారు. శుక్ర, శనివారం రెండు రోజులు స్థానిక శ్రీనివాసా గ్రౌండ్స్ లో ఈ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఆసక్తి గల పిల్లలు తమ ఆధార్ కార్డు జీరాక్స్‌తో 9177302777 లేదా కార్యాలయంలో నిర్వాహకులను సంప్రదించాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్,పి.నర్సింగ్ రావు,సత్తి రెడ్డి,శివ కుమార్, సాయి కుమార్,ఆనంద్ రావు, సత్యేందర్, రాహుల్,సాయి తేజ, నీరజ్,కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో అక్షయ్‌కుమార్ అద్భుత ప్రతిభ



బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో అక్షయ్‌కుమార్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో సత్తాచట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో ఆర్ ఎల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో డా. బీ.ఆర్. అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎం.అక్షయ్ కుమార్ పురుషుల కేటగిరిలో ద్వితీయ స్థానం పొందాడు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సత్కార కార్యక్రమంలో అక్షయ్‌కుమార్ కుమార్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్, సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ డా. విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ ఎం.శేఖర్, ఫిజికల్ డైరెక్టర్ టి. శ్రావణ్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అక్షయ్ కుమార్‌ను అభినందించారు. కాగా ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 191 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా అక్షయ్ కుమార్ గత నెలలో తెలుగు రాష్ట్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన మరో చెస్ టోర్నమెంట్‌లో కూడా ద్వితీయ స్థానం సాధించాడు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లండి : కె.సి. వేణుగోపాల్

**- కె.సి.వేణుగోపాల్‌ను కలసిన డాక్టర్ రవి శేఖర్ రెడ్డి**



కెసి వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి

**హైదరాబాద్ మే14,ప్రభాతవార్త :**
రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి వి రవి శేఖర్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యనేత ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణు గోపాల్‌ను బుధవారం ఢిల్లీ లోని ఆయన నివాసం లో కలిశారు. ఈ సందర్భంగా కె.సి వేణు గోపాల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని,నిరంతరము ప్రజల మధ్యనే వుండాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలని డాక్టర్ రవి శేఖర్ రెడ్డికి సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణ దిశ మారుతుందని యావత్ తెలంగాణ తెలంగాణ వైపు చూస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి కె.సి.వేణుగోపాల్ తో చెప్పారు.

### బోయినపల్లిలో రెండు వాహనాలు దగ్ధం

**కంటోన్మెంట్, మే 14 ప్రభాతవార్త:**
బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయినపల్లి చెక్ పోస్ట్ సమీపంలోని ఓ గరాజ్‌కు మరమత్తు లకోసం వచ్చిన రెండు వాహనాలు దగ్ధం అయ్యాయి. ఇందులో ఇకటి జనగాంకు చెందిన ఓ పాఠశాలకు చెందిన దానితో పాటు ఒక డీసీఎం పాక్షికంగా కాలిపోయింది. బుధవారం వాహనాల మరమ్మతులు జరుపుతుండగా స్కూల్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమైంది. బస్సు పక్కనే ఉన్న డీసీఎంకు మంటలు అందుకొని అదికూడా కాలింది. స్థానికులుఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా వాహనాలు దగ్ధం అయిన ఘటనలో పోలీసులు పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయక పోవడం గమనార్హం.

## రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

**- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి మే14 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి త్వరలో పరిగి, విద్యారణ్యపురి లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడతామని పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.బుధవారం రోజున ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండి గణపతి రెడ్డి , పలువురు అధికారులు పరిగి పురపాలక పరిధిలోని విద్యారణ్య పురి (తుంకుల్ గడ్డ ) ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి భూ స్థల పరిశీలన చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాల, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే తపనతో, పటిష్ట విద్యాభివృద్ధే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తి చేసి, విద్యాసంవత్సరం ప్రారంభించాలనే లక్ష్యంతో పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి,భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరగా పాఠశాల నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని సేకరించి, నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వికారాబాద్‌పరిగిమక్తల్ రైల్వే సర్వేను పరిశీలించి,రైల్వే స్టేషన్, రైలు పట్టాల నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించేలా కేంద్రప్రభుత్వ మంత్రులను, అధికారులను కలిసి పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ అధ్యక్షులు పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎ. కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు బాలకృష్ణ, ఎమ్మార్వో ఆనందరావు, వైస్ చైర్మన్ అయూబ్, అనెం ఆంజనేయులు, చిన్న నరసింహులు, రాజా పుల్లారెడ్డి, శ్రీనివాస పవర్, సర్వర్, అన్వర్, పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కు గట్టి బుద్ధి చెప్పిన భారత ఆర్మీ



ప్రధాన మంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**బేగంబజార్,మే 14 ప్రభాతవార్త:** పెహల్గాంలో హిందువులపై దాడి చేసిన ఉగ్రవాదులకు సిందూర్ పేరిట గట్టి బుద్ధి చెప్పడంతో ఉగ్రవాదులకు సహకరిస్తున్న పాకిస్థాన్‌కు కూడా దేశ ఆర్మీ,వాయుసేనా తగిన రీతిలో వ్యవహరించిందని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అన్నారు.దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి పుత్లీబౌలి చౌరస్తా వద్ద పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎ.రాజ్ కుమార్, రాజేందర్ జైస్వాల్, సందీప్‌జైన్, బాలాజీ,బి. శ్రీకాంత్,జి.బాల్‌రాజ్, బానుచందర్,శివకుమార్,రవి,మహేష్,హరినాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
### -ఎమ్మెల్సీ మల్క కొమురయ్య



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**కంటోన్మెంట్,మే 14 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ మల్క కొమురయ్య తెలిపారు.బుధవారం మహేంద్రహిల్స్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి సిబిఎస్ఇలో ప్రతిభకనబర్చిన ఎలమంచిలి సునాయన, 98.2 యూ.జాన్వీ 98 శాతం. ఎలమంచిలి సునాయనకు 97.7, సయ్యద్ సుత్తరీ 97.2,రెబ్బ సుదేశన 97లతో పాటు పాఠశాలలో చదువుతున్న 29 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినందుకు బుధవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో వారిని ఎమ్మెల్సీ కొమురయ్య వారికి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నందిత సుంకర, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయిలతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి : తలసాని


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఉజ్జయిని మహంకాళి ఆలయ ఓఈ అమర్ నాథ్ రెడి

**కంటోన్మెంట్,మే 14 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బదులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆలయ ఈఓ గుత్త మనోహర్ రెడ్డి, ఆలయ పండితులు కలిసిని లష్కర్ భోనాల తేదీలను వివరించారు. వచ్చే జూన్ 29న అమ్మవారి ఘటాల ఊరేగింపు, జూలై 13న భోనాలు, 14న రంగం (భవిష్యవాణి) నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ దుస్తులు, షూస్ పంపిణీ




**నిజాంపేట్, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా బాచుపల్లి కాసాని క్రిష్ణ ముదిరాజ్ కబడ్డీ అకాడమీ నందు కొనసాగుతున్న వేసవికాల కబడ్డీ శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం బాలుర విభాగంలో క్రీడాకారులకు క్రీడా దుస్తువులను కబడ్డీ షూస్ (కబడ్డీ కిట్టులను) అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కబడ్డీ భీష్ముడు మాజీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.జగదీశ్వర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ అలాగే తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. వీరి సమక్షంలో కబడ్డీ జెర్సీలను కబడ్డీ కిట్స్ (క్రీడా దుస్తువులను) పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ క్రీడాకారులకు ఏదో చేయాలన్న ఆలోచనతో మన రాష్ట్రంలోని గల కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి తెలంగాణ రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తేవాలనే ఉద్దేశంతో తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాట్ కోచ్ జ్యోతీశ్వర్, ప్రో కబడ్డీ రిఫరీ శ్రీను, అలాగే శిక్షణ శిబిరాన్నికి కోచ్ వ్యవహరిస్తున్నా భారత్ కబడ్డీ జట్టు కోచ్, మన తెలుగు టైటాన్స్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారులు జైపూర్ పింక్ ప్యాంతర్ జట్టు క్రీడాకారుడు తెలంగాణ కోచ్ గంగాధర్ మల్లేష్, కోచ్ రమేష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఉండాలి : సిఐ తిరుపతి రాజు


బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజును సత్కరిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,పాండు యాదవ్

**కంటోన్మెంట్,మే 14 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.తిరుపతి రాజు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రల పరిరక్షణకు, నేరాల అదుపుకు ప్రజల సహకారం ఉండాలని సూచించారు.

## బివైఆర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, మే 14 ప్రభాతవార్తః** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిన తర్వాత కాలనీ ప్రజల సమస్యలు అన్ని పరిష్కారం అయ్యాయని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఇటీవల బన్సీలాల్‌పేట డివిజన్ లోని జీవైఆర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ బాబు ఎన్నికయ్యారు. బుధవారం కాలనీ వాసులతో కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంకట్ బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సౌకర్యాలు, వసతులు లేక ఇరుకు ఇండ్లలో జీవనం సాగిస్తున్న ప్రజలను చూసి చలించిపోయానని చెప్పారు. ముఖ్యమంత్రి గా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం క్రింద బీవైఆర్ కాంపౌండ్‌లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి అన్ని సౌకర్యాలు, వసతులతో కూడిన విశాలమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన బీవైఆర్ కాలనీ సంఘం సభ్యులు

ఉచితంగా నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన స్థానికులకే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేష్ బాబు, జయంతి, లావణ్య, బాలరాజ్, జహంగీర్, సత్యం, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ప్రగతి రథ చక్రం ప్రారంభం

**నిజాంపేట్, మే 14, ప్రభాతవార్త**

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి వేవ్‌రాక్ కు నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆర్టిసి బస్సులను నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి మాజీ డిప్యూటీ మేయర్ శెనిగల ధన్‌రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ప్రయాణ నేస్తం ఆర్టీసీ అని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని నిరుపేద విద్యార్థులు, లబ్ధిదారులు నగరంలోని సుదూర ప్రాంతాలను చేరుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్టీసీ అధికారులతో సమావేశమై నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్దకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే బుధవారం నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగిం


బస్సును ప్రారంభిస్తున్న ధన్‌రాజ్ యాదవ్, బాలాజీ నాయక్

దన్నారు. ఈ సందర్భంగా మా సమస్యను తెలుసుకొని ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు తలారి రాము, గోపాల్ నాయక్, సలీం, జావిద్, రామ్ రెడ్డి, విద్యా మోహన్, లక్ష్మి, జ్యోతి, కృష్ణవేణి, అజయ్ షా, భరత్ మహేష్, కాంతారెడ్డి, స్వామి శంకర్ నాయక్, రాజు, స్వరూపనందు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సత్తాను చాటాలి
### -ఢిల్లీలో రాష్ట్ర నాయకులతో బాధ్యులు దిలీప్ పాండే


ఆప్ నాయకులతో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దిలీప్ పాండే

**సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు తమ సత్తాను చాటాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని, తగు రితిలో ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆప్ జాతీయ నాయకుడు తెలంగాణ రాష్ట్ర బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్‌పాండే పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఆప్ కేంద్ర కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో 'స్థానిక సంస్థల ఎన్నికలు-అనుసరించాల్సిన వ్యూహాలు-పార్టీ బలోపేతం' తదితర అంశాలపై ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్, నాయకులు విజయ్ ముల్లంగి, మహ్మద్ సోహైల్‌లతో దిలీప్ పాండే చర్చించడం జరిగింది. తెలంగాణలోని అన్ని శాఖలు బలంగా ఉన్నాయని, ఈ సారి జెడ్‌పిటిసితోపాటు ఎంపిటిసి, గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు పదవులకు పోటి చేయాలని పాండే సూచించారు.దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపిని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, పార్టీ అధినేత దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రచారం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలని ఆయన సూచించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త:** కాచిగూడ, నల్లకుంట డివిజన్‌లలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బుధవారం రెండు రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. నల్లకుంట డివిజన్‌లోని స్ట్రీట్ నెంబరు 8లో 26 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులకు కార్పొరేటర్ అమృతతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. అలాగే కాచిగూడ డివిజన్‌లోని చప్పల్‌బజార్ లోని దశరథ్‌గల్లీలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిపిరోడ్డు పనులను కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ కన్నా ఉమా రమేష్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఏఈని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు


ఏఈ శ్రీనివాస్‌ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, మే 13, ప్రభాతవార్త**

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జిహెచ్ఎంసి ఏఈ శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరామర్శించారు. మియాపూర్ పల్స్ హార్ట్ ఆసుపత్రిలో స్టంట్ వేసుకుని చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గూర్చి ఆసుపత్రి వైద్యులతో మాట్లడి వివరాలను ఎమ్మెల్యే కృష్ణారావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పారు.

## పెద్దకమేల బస్తీలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటన


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, మే 14 ప్రభాతవార్తః** ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ వార్డు 7బస్తీలో పర్యటించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాల్ లేక నిరుపేదలు చిన్న ఫంక్షన్ చేసుకుందామన్న లక్షల్లో వెచ్చిస్తు ఆర్థికంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. కమ్యూనిటీ హాల్‌ను మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌గా నిర్మించి అందరికీ అందుబాటులోకి తేవాలని తెలిపారు.ముఖ్యంగా రేషన్ దుకాణం అందుబాటులో లేక తిరుమలగిరి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.విద్యుత్ స్తంభాలు లేక కాలనీలోని కొన్ని ఏరియాలో చీకట్లో ఉన్నాయని తెలిపారు. కాలనీలో పైప్ లైన్లు కూడా లేక మంచినీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. బస్తీలో అంగన్వాడి సెంటర్ లేక గర్భిణీలు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం వర్తింపజేయాలని కోరారు.బస్తీలో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు అడిగిమరీ కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కంటో న్మెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

## గోల్కొండ ఏరియా హాస్పిటల్‌లో కాలం చెల్లిన కిట్లు పంపిణీ
### -గోల్కొండ పిఎస్ లో ఫిర్యాదు

**మెహదీపట్నం, మే 14, ప్రభాతవార్త :** గోల్కొండ ఏరియా హాస్పిటల్ లో ఎక్స్పైరీ డేట్ అయిపోయిన కిట్లను బాలింతలకు అందజేయడంతో ఆసుపత్రిలో ప్రశ్నిస్తే స్పందించకపోవడంతో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇన్ స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... గోల్కొండ ప్రాంతానికి చెందిన రాహుల్ శర్మ తన భార్య బిడ్డకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో బాలింతలకు గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో మందుల కిట్ ను అందజేశారు. బాధితులు కిట్ ను పరిశీలించగా దానిపై ఎక్స్పైరీ డేటు అయిపోయినది ఉండడంతో ఆసుపత్రిలో ఈ విషయంపై ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి
### -మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు హాసేన్

**చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ తీవ్రంగా ఖండించారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుంది విమర్శించారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపేనా ఇస్తామని అన్నారు ఇప్పటివరకు ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకు ల్లో ఇలాంటి మార్పురాదని అన్నారు. కనీసం 10లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిచలని డిమాండ్ చేశారు.

## కురుమ సంఘంపై వ్యతిరేకంగా మాట్లాడితే సహించేలేదు : కురుమ సంఘం


నినాదాలు చేస్తున్న కురుమ సంఘం ప్రతినిధులు

**గోషామహల్,మే 14ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘానికి ఏనాడు కూడా అభివృద్ధికి పాటు పడనట్టు వంటి వ్యక్తులు వ్యతిరేకంగా మాట్లాడితే సహించేది లేదని కురుమ సంఘం మీడియా కమిటి చైర్మన్ చీర శ్రీకాంత్‌కురుమ, కె.నరసింహ,ఎక్కాల కన్నా,కట్టమల్లేశంలు హెచ్చరించారు. ఈమేరకు ముస్లీం జంగ్ పూల్ వద్ద తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టి.అరుణ్‌కుమార్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ కొండ బాలమణిలతో కలిసి వారు మాట్లాడుతూ కొసికే శ్రీనివాస్‌సోషల్ మీడియాలో రౌండ్ టేబుల్ సమావేశం అని,అందరికి ఆహ్వానం అంటూ సంఘం,కుల పెద్దలను టార్గెట్‌గా చేసిలేని పోని అసత్య ఆరోపణలతో,రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి ఇష్టాను సారంగామాట్లాడం మానుకోవాలని సూచించారు.సంఘానికి ఎన్నికలు నిర్వహించడం లేదంటూ,ఆరోపణ చేస్తూపబ్బం గడుపుకుంటున్నారని అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. సంఘం పతిష్టదిగజార్చే విధంగా అసభ్యకర పోస్టులను పెట్టే వారి పట్ల,త్వరలో ఏర్పాటు చేసే లీగల్ సెల్ ద్వారా, వారిని,చట్టపరంగా శిక్షిస్తామన్నారు.కోసికే శ్రీనివాస్ ప్రత్యేక బ్యానర్లు ఏర్పాటు చేసుకుని మాట్లాడలే తప్ప, కురుమసంఘం రిజిస్ట్రేషన్ కింద మాట్లాడితే ఊరుకునేదన్నారు.కురుమ సంఘం ప్రస్తుతం యెగ్గేమల్లేశ కురుమ నాయకత్వంలో సంఘం ఏస్థాయిలో అభివృద్ధి జరిగిందో శ్రీనివాస్‌కు కనబడటంలేద అని ప్రశ్నించారు. ఈసమావేశంలో జంటనగరాల కురుమ సంఘం మహిళా అధ్యక్షురాలు మిరియాల విజయలతా,శ్యామల,కోటి సునీత, ఎం.విజయలక్ష్మి,సుగుణ పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**కెపిహెచ్బి కాలనీ, మే 13, ప్రభాతవార్త**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందని అన్నారు. స్లాబును మంచిగా క్యూరింగ్ చేయించాలని అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేసారు. ఫంక్షన్ హాల్‌లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

గా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, పోశెట్టిగౌడ్, యాదగిరి, అగ్రవాసు, ముజీబ్, మహేష్, రవీందర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి యువతే కీలకపాత్ర పోషించాలి : నర్సింహ్మా


ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న ఇ.టి.నర్సింహ్మా

**హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త:** దేశ అభివృద్ధికి మార్గదర్శకులు నేటి యువతేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మా చెప్పారు. దేశ భవిష్యత్తుకు యువత కదలిరావాలని, కుల, మత రాజకీయాలకు అతీతంగా దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చి 77 ఏళ్ళు గడిచినా ప్రజల జీవన ప్రమాణాల్లో ఇంకా మెరుగు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐవైఎఫ్ జాతీయ మహాసభల విజయవంతం కోసం బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద ఫ్లాగ్ మార్చ్ పేరిట జాతాను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలందరికి సమానంగా అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని చెప్పారు. ప్రతి 5 సంవత్సరాలకొకసారి దేశంలో, రాష్ట్రంలో పాలకుల అధికార మార్పిడి జరుగుతున్నా రాజ్యవ్యవస్థ తీరుమారడం లేదన్నారు. ప్రస్తుతం యువత దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, అధ్యయనం చేయాలని, కుళ్ళు రాజకీయాలకు స్వస్తి పలకాలంటే నిస్వార్థంగా దేశం కోసం యువత పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, కె.ధర్మేంద్ర పాల్గొన్నారు.

## చార్మినార్‌లో కాంగ్రెస్ పటిష్టతకు నాయకులు సమిష్టిగా కృషి చేయాలి


సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు సమీర్ వలీ ఉల్లా, కాంగ్రెస్ కమిటి పరిశీలకులు ఎస్.సురేష్ కుమార్,పి.సుబ్రమణ్యం,కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,మే 14 ప్రభాతవార్త :** పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని,పార్టీ కోసం పని చేసే వారికి తప్పకుండ పదవులు లభిస్తాయని హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు సమీర్ వలీ ఉల్లా, జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు ఎస్.సురేష్ కుమార్, పి.సుబ్రమణ్యంలు అన్నారు. పాతబస్తీ మూసాబౌలిలో బుధవారం జరిగిన చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వారు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వారికి కాంగ్రెస్ కమిటీలతో పాటు నామినేటేడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని చార్మినార్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సమావేశంలో కోరారు.పాతబస్తీలోని కాంగ్రెస్ నాయకులపై ఎన్నికల సమయంలో దాడులు జరుగుతున్నాయని,ఇలాంటి పరిస్థితులు రాకుండ కాంగ్రెస్ అధిష్టానం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేస్తున్న నాయకులకు పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పోస్టులలో తప్పకుండ సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు సమీర్ వలీ ఉల్లా,పరిశీలకులు ఎస్.సురేష్ కుమార్,పి.సుబ్రమణ్యం, చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటి ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్,పురుషోత్తం గుప్తా,మూసాకాశిం, అస్గర్ అలీబేగ్,కె.సురేష్ బాబు ,భానుచందర్, టి.చంద్రశేఖర్,లలిత,అస్లాంతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచరాదు


ప్రొఫెసర్ ఇటీకాల పురుషోత్తంకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

**సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ కళాశాలల్లో కోర్సుల ఫీజులు పెంచి, విద్యార్థులపై భారాలు మోపవద్దని, లెక్చరర్స్‌కు వేతనాలు చెల్లించకుండా మోసం చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేటు లెక్చరర్స్ ఫెడరేషన్ (టిపిటిఎల్ఎఫ్), స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం ఆ సంఘాల నాయకులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్-చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు విజయ్‌కుమార్, కొమ్ము విజయ్, ప్రభాత్, అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యాపారం కారాదని, విద్య అనేది సర్వీస్‌గా ఉండాలని, అయితే ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి లక్షల కొద్ది ఫీజుల రూపం దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే దీనిని అరికట్టాలని, అలాగే లెక్చరర్స్‌కు వేతనాలు చెల్లించకుండా అన్యాయం చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వారు ప్రొఫెసర్‌కు విజ్ఞప్తి చేశారు.

## మద్యం మత్తులో హల్చల్ ..కటింగ్ షాపులో ఫర్నిచర్ ధ్వంసం

**మెహదీపట్నం మే 14, ప్రభాతవార్త :**

మద్యం మత్తులో ఓ వ్యక్తి కటింగ్ షాపులో హల్ చల్ చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. ఇన్స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... గోల్కొండ ప్రాంతంలో నిజాముద్దీన్ కటింగ్ షాప్ లో రాత్రి సమయంలో అదే ప్రాంతానికి చెందిన షోహెబ్ మద్యం సేవించి కటింగ్ చేయమని వచ్చాడు. కటింగ్ షాపు యజమాని నిజాముద్దీన్ కటింగ్ చేయనని తెలప డంతో ఇరువురు మధ్యలో గొడవ జరిగింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న షోయబ్ తమ్ముడు కూడా జాఫర్ వచ్చి ఇద్దరు కలిసి కటింగ్ షాప్ యజమాని నిజాముద్దీన్ పై దాడి చేశారు. ఈ క్రమంలో షాపులో గందరగోళం నెలకొనడంతో వస్తువులన్నీ చిందరవందరగా పడిపోయాయి. ఈ సంఘటనలో నిజాముద్దీన్ కు గాయాలయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



**సంజీవరెడ్డి నగర్, మే 14 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. హుండీ లెక్కింపు ఆలయ ఈఓ బి.కృష్ణ , ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్‌ల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. ఈ హుండీ లెక్కింపులో సాధారణ హుండీలో 48,78,340 రూపాయలు, అన్నదానం హుండీ నుంచి 1లక్ష 46 వేల 313 రూపాయలు, మొత్తం హుండీ లెక్కించగా 50,24,653 రూపాయలు రాగా, విదేశీ కరెన్సీ యూఎస్ డలర్స్ 77, డిఇ ఆర్ 1, యూరో 230, సౌది దినాస్ 48, మిక్స్‌డ్ గోల్డ్ 11 గ్రామ్స్ 761 మిల్లీగ్రామ్స్, సిల్వర్ 02 కేజీ 120 గ్రామ్స్ వచ్చినట్లు ఆలయ ఈఓ,చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, ఆలయ సూపరిండెంట్ హైమావతి, ఆలయ సిబ్బంది బత్తు లు, బ్యాంక్ అఫ్ భరోడా ఎస్. ఆర్.నగర్ అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ గౌడ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే14** : అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, పేద వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగరన పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 190 మంది లబ్ధిదారులకుకోటి90లక్షల22వేల40రూపాయలకళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారధి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, నేతలు అగ్గనూరుబస్వం, చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, బాలరాజు గౌడ్,శ్రీనివాస్, కొప్పునూరి ప్రవీణ్, రాజు,శ్రీశైలం, సుదర్శన్, అశోక్, దిలీప్,సురేష్ గౌడ్, గంగమోని సత్తయ్య, యాదయ్య, లింగారెడ్డిగూడ అశోక్‌పాల్గొన్నారు.

## మహిళలు వంటింటికి పరిమితం కావద్దు

**జిల్లెడుచౌదరిగూడ, మే,14(ప్రభాతవార్త:** మహిళలు కేవలం వంటింటిరి పరిమితం కాకుండ అన్ని రంగాల్లో రాణించాలని జిల్లెడు చౌదరిగూడ మండల బిసిసేనామండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ అన్నారు. బుదవారంమండలంలోనిలచ్చంపేట,వీరసముద్రం గ్రామాలలో మహిళ బిసిసేనా గ్రామకమిటీలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. బిసిలకు ప్రభుత్వం ద్వార అందిస్తున్న ప్రతి పథకం వారికి అందేవిదంగా ప్రతి ఒక్క బిసి నాయకులు కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. లచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా బోయ వెంకటమ్మ, ఉపాధ్యక్షురాలిగా బీపాషా,కార్యదర్శిగా మనీళా, కోశాధికారిగా వీరమణిలను ఎన్నుకున్నారు.వీరసముద్రం గ్రామకమిటీఅధ్యక్షురాలిగా జానంపేటయాదమ్మ, ఉపాధ్యక్షురాలిగా పర్వతాపూరం యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా కవిత, కార్యదర్శిగా టి. యాదమ్మ, కోశాధికారిగా మంజులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. బిసి సేనానియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్, శ్రీను, వెంకటేష్, బాల్‌రాజు, శ్రీనివాస్, ప్రశాంత్ ఈ పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, మే, 14,పభాతవార్త:** ఈ నెల 20వ తేది నుంచి చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులను బుదవారం జిల్లేడు చౌదరిగుడ ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్‌కు అందజేశారు. మే20 జరిగే సమ్మెలో కార్మికులుకర్షకులుపెద్దసంఖ్యలోపాల్గొని ప్రభుత్వానికి చెంపపెట్టుకావాలని ఆయనకార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు జిపాపయ్య, మండల నాయకులు చంద్రమ్మ,రాములమ్మ,జంగయ్య,రమేష్,ఈదమ్మ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

**షాబాద్, మే 14, ప్రభాతవార్త:** ఈనెల 20న నిర్వహించ తలపెట్టి దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల కంపెనీ ముందు కంపెనీ కార్మికులతో సిఐటియు షాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మే 20 దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతారని బానిసత్వంలోకి నెట్టివేయబడతారని అన్నారు దేశంలోని కేంద్రకార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు బ్యాంకు ఉద్యోగసంఘాలు అందర కలిసి మే20 దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని షాబాద్ మండల పరిధిలోని కంపెనీల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని తమ హక్కులను రక్షి ంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు షాబాద్ మండల కన్వీనర్ నరసింహ ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సుల కంపెనీ కార్మికులు త పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**వికారాబాద్, మే 14, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషనన పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లి గేటు సమీపంలో డీసీఎం, బెలెనో కారు స్వల్పంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎవరికీ ఏ ప్రమాదం జరుగకపోవడంతో వాహనాలు డ్యామేజ్ అవడంతో డీసీఎం వాహనం రోడ్డుకు అడ్డంగా ఉండి పోయింది. దీంతో అటుగా టీజీ34 1995 నెంబరు గల బుల్లెట్ బండిపై వికారాబాద్ ఇసాకాన్ బాగ్ కాలనీకి చెందిన కార్తీక్(25)రోడ్డుకు అడ్డంగా ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో కార్తీక్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమకుమార్ తెలిపారు.

## లక్ష్మీకాంత్ నాయక్‌కు ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, మే 14, ప్రభాతవార్త** : ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ పరిధిలోగల జీవిత బీమా సంస్థ సాటిలైట్ కార్యనిర్మాణాధికారి లక్ష్మీకాంత నాయక్ బుధవారం బదిలీపై వెళ్లి హైదరాబాద్ దిల్సుఖ్నగర్ బ్రాంచ్ వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయం ఏవో సత్య శ్రీ, అభివృద్ధి అధికారులు ఆదిత్య, ప్రకాష్, గౌతమ్ జీవిత బీమా సలహాదారులు ఆంజనేయులు,జంగయ్య, మురళీ,శ్రీనివాస్, సిబ్బంది దావుద్, జయమ్మ, సుమయ్య కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా లక్ష్మీకాంత్ నాయక మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఇబ్రహీంపట్నంలో పనిచేసినప్పుడు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఇక్కడ ఏజెంట్లు కస్టమర్లు అందరూ సమన్వయంతో పని చేశారని పేర్కొన్నారు. ఇక్కడ ఏజెంట్ల సంఖ్య పెంచాలన్నారు. వ్యాపారం పెంచాలని అందరు శిక్షణ పొందాలని మెరుగైన వ్యాపారం కోసం నైపుణ్యం అవసరమన్నారు.

## ఎంఈఎఫ్ నూతన కమిటీని ప్రకటిస్తాం

ఎంఈఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (మే14)** : ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ఎంఈఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంటి మల్లేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి గడ్డం యాదయ్య హాజరై మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఎంఈఎఫ్ నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 18న షాద్‌నగర్ నియోజకవర్గ కమిటీని నియమించినున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మాదిగ ఎంప్లాయిస్ నాయకులు పాల్గొని కమిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ నియోజకవర్గ కోఆర్డినేటర్గఆ బేరిలింగం మాదిగను నియమించినట్లు తెలిపారు.ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ, కల్లెపల్లి బాలరాజు మాదిగ, గూడెపు ప్రవీణ్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ఉదయ్ కృష్ణ మాదిగ, పాల్గొన్నారు.

# 108 సిబ్బందితో ఎమ్మెల్యే శంకర్ సమీక్ష

### 108 సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం
### హాజరైన డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మీ



:వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త,(మే14):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను 108 అంబులెన్సులో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే సిబ్బంది వ్యవహారంపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, తదితర 108 సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 108 సిబ్బందిపై వస్తున్న ఆరోపణల గురించి కీలకంగా ప్రస్తావించారు. రోడ్డు ప్రమాదాలు తదితర విషయాలలో 10 సిబ్బంది పేషెంట్లను తనకు అనుకూలంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి వారి వద్దనుండి సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి 108 సిబ్బంది కొంతమంది పేషెంట్లను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించకుండా ప్రైవేటుకు తరలిస్తున్నారని, ఇది మంచి పద్దతి కాదని, దీనిని మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు నాణ్యంగా అందిస్తుంటే సంకట పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పేషెంట్లను 108 సిబ్బందికి అనుకూలంగా ఉన్న ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు వారిని తీసుకువెళ్లి అప్పగించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటివి మళ్లీ తన దృష్టికి రాకూడదని హెచ్చరించారు. పేషెంట్లను రెఫర్ చేస్తున్నారుప్రతి చిన్న దానికి చీటికిమాటికి ఉస్మానియాకు వైద్యులు రెఫర్ చేస్తున్నారని, మందులు బయటికి రాస్తున్నారని, దీనివల్ల పేషెంట్లు అసహనంతో తమను ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లాలని గోల చేస్తున్నారని, అందుకే తాము ఇలా చేయాల్సి వస్తుందంటూ 108 సిబ్బంది తమ మనసులోని మాటను ఎమ్మెల్యే ముందు బాహాటంగా చెప్పారు. ఇది విన్న ఎమ్మెల్యే శంకర్ అక్కడే ఉన్న డాక్టర్ విజయలక్ష్మీని ఈ విషయం ఏమిటో చూడాలని, పేదలకు వైద్యం ఇక్కడే అందేటట్లు చూడాలని, సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్యం అందించాలని, అనవసరంగా ఉస్మానియాకు రెఫర్ చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి వాటికి పరిష్కారమార్గం చూడాలని అన్నారు.

## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**కొడంగల్,,మే 14,ప్రభాతవార్త:** వ్యవసాయ పరిశోదన స్థానం,తాండూరు ఏరువాక కేంద్రం,కొడంగల్ సంయుక్త ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం బుధవారంరోజు కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామ రైతు వేదికలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సంధర్భంగా..ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శ్రీ టి.లక్ష్మణ్ మాట్లాడుతూ...రైతులు అధికంగా యూరియా వాడుతున్నారని,దీని వలన మట్టిలో జీవశక్తి తగ్గిపోతుందని,దీర్ఘకాలికంగా ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు.యూరియా వాడకాన్ని తగ్గించడం వల్ల భవిష్యత్తులో సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.విత్తనాలు లేదా ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని,అవి భద్రంగా ఉంచడం వలన ప్రకృతి విపత్తుల సమయంలో నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని రైతులకు సూచించారు.మేలైనా దిగుబడులకు పంట మార్పిడి అవసరమని,ఇది భూమి పండించే శక్తిని మెరుగుపరచడమే కాకుండా,పురుగులు మరియు తెగుళ్ల జీవితచక్రాలను విచ్ఛిన్నం చేస్తుందని వివరాంచారు.అదేవిధంగా అధిక సాంద్రత పత్తి సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు,జాగ్రత్తలు తెలియజేశారు.అనంతరం వ్యవసాయ కొడంగల్ ఏఎంసీ చైర్మన్ శ్రీ అంబయ్య గౌడ్,గ్రామస్తులు ఆనంద్‌రెడ్డి,సాయిలు,హనుమయ్య,వెంకటయ్య గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీపతిరెడ్డి, సుమ, పావని, అశ్విని,రాజు, దేవేందర్,పరిసర గ్రామాల నుండి వచ్చిన అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## గ్రామంలో దేవతామూర్తు విగ్రహ ప్రతిష్ట



**షాద్‌నగర్,ప్రభాతవార్త,(మే14):**ఎలికట్ట గ్రామంలో చేపట్టిన ఆంజనేయస్వామి, సీతారాములు, విఘ్నేశ్వర, కాశీ విశ్వేశ్వర, నవగ్రహ, ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, వంశీకృష్ణ,కుర్మయ్య,ప్రశాంత్,ఎంకనోళ్లవెంకటేష్,నరేష్, నరసింహ్మా, మదన్ బీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బెంది శ్రీనివాస్ రెడ్డి, ఈటె గణేష్, నరేందర్,నటరాజన్, లక్ష్మణ్ నాయక్, ఎలికట్ట మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్, వీరేశంగుప్త, బచ్చలి నరసింహ్మ, యాదయ్య, సంజీవయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, రామస్వామి పాల్గొన్నారు.

## రాకం చెర్లలో కొనసాగుతున్న ఉత్సవాలు

**పూడూరు, మే14, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్లలో వెలసిన శ్రీ తిరుమలనాథస్వామి (యోగానంద లక్ష్మీనర్సిoహ్మాస్వామి)వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవరోజు బుధవారం సహస్ర పుష్పార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలను ఆలాపించారు.దీంతో గ్రామం అంతా శ్రీ లక్ష్మీనర్సిoహ్మాస్వామియేనమ: నామ స్మరణతో మార్మోగింది.గురువారం ఉదయం 10-30 నిమిషాలకు చక్రతీర్థం కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో ఈనెల 15 నుంచి 18 వరకు బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు నిర్వహించనున్నారు. బొడ్రాయి ఉత్సవకమిటీ, కులసంఘాలఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, వీధులను విద్యుత్ లైట్లతో అలంకరించారు.ఎదులాబాద్ రోడ్డు నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు మిరుమిట్లు గొల్పే లైటింగ్ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్, గ్రంధాలయ ఎదురుగా ఉన్న ఏర్పాటు చేసిన ప్రాంగణంలో బొడ్రాయి ప్రతిష్ట చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం సాయంత్ర ం 4:30 గంటలకు ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ నుంచి నాభిశిల బొడ్రాయి ఊరేగింపు జరుగుతుందని అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహిసా ్తమని తెలిపారు. గంటకు అన్నప్రసాదవితరణ,సాయంత్రం 5 గంటలకు ధాన్యాధివాసం, పుష్పాదివాసం, శయ్యాధివాసం, పరదోషపూజ, మంత్రపుష్పం, 17న ఉదయం 7 గంటలకు మంటపారాధన, మూల విగ్రహ పంచామృత అభిషేకం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, అన్నప్రసాద వితరణ, 18న ఆదివారం బోనాల ఊరేగింపు విగ్రహానికి నైవేధ్యం సమర ్పణ జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ట ప్రశాంతంగా జరిగేలా ప్రతిఒక్కరూ పాల్గొని సహకరించాలని వారు కోరారు.

## స్వామి రథోత్సవ ఉరేగింపులో

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**ఘట్‌కేసర్‌రూరల్,మే14,ప్రభాతవార్త:**పోచారం మున్సిపల్ వెంకటాపూర్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి రథోత్సవంపై ఉరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొని నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు నీరుడి గీతాశ్రీనివాస్ ముదిరాజ్, ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్, దేశం బాల్‌రాజ్, మాజీ ఎంపీటీసీలు రామరావు,బుర్రా వెంకటేశ్‌లు, ఆలయ కమిటి సభ్యులు వెంకటేశ్ ముదిరాజ్, ఆంజనేయులు,సుధాకర్,లావణ్య,స్థానిక నాయకులు హరిబాబు పాల్గొన్నారు

## నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

### వార్తకు స్పందన



**ధారూరు,మే14, ప్రభాతవార్త:**గ్రామంలోనీటిసమస్య తలెత్తకుండా చూస్తామని పంచాయతీకార్యదర్శికృష్ణ అన్నారు. మండల పరిధిలోని నాగారం గ్రామంలో 'పైపులైన్ లీకేజీ.. కలుషితమవుతున్న నీరు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి స్పందించి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, మే14, ప్రభాతవార్త:** శంకర్ పల్లి మున్సిపాలిటీలో బుధవారం మహిళా శక్తి క్యాంటీన్ ను చేవెళ్ల శాసన సభ్యులు కాలే యదయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేతులమీదుగా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ శ్రీ మధుసూదన్ రెడ్డి, పి.డి.మెప్మా బి.మల్లేశ్వరి, మునిసిపల్ కమీషనర్ ఎ.యోగేష్, మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ్మ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గారు, వైస్ చైర్మెన్, మునిసిపల్ మేనేజర్ వి.అంజన్ కుమార్, మునిసిపల్ ఎ.ఈ. సాయి కిరణ్, మెప్మా ఎ.డి.ఎం.సి. ఉమేష్, టి.ఎం.సి. జి.వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మోహన్, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, రాజేష్ గౌడ్,వార్డు ఆఫీసుర్లు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి. లు, మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## . 19 నుండి బ్రహ్మంగారి చరిత్ర

**కొందుర్గు, ప్రభాతవార్త, (మే14)** : మండల కేంద్రంలోని గాడిబావి కాలనీలో ఈనెల19 నుండి 25వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వీధి నాటకం ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు కందికముల లక్ష్మయ్య గౌడ్,కటికం అంజయ్య, శేరిగూడెం రామస్వామిలు తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రేక్షకులు, వేషధారణ వేసే అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీధి నాటకాన్ని తిలకించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆమనగల్లు లో ప్రజలకు శాపంగా రోడ్డు విస్తరణ పనులు

**ఆమనగల్లు,మే14, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు ప్రజలకు శాపంగా మారాయి. అర్ధాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గంగళి అక్కడే అన్న ఛంధంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగకపోవడంతో మాడ్గుల రోడ్డుతో పట్టణంలోని ప్రధాన అంతర్గత రహదారులు సంబంధాలు తెగిపోయాయి. రోడ్లపై పోసిన మట్టిదిబ్బలు అందుకు కారణంగా మారాయి.

చాలాకాలం నుండి వాటిని తొలగించకపోవడంతో రాకపోకలకు తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బి అధికారుల తీరుతో మాడ్గుల రోడ్డు అనుసంధానంగా ఉండే ప్రధాన అంతర్గత రోడ్లకు రాకపోకలు బంద్ అయ్యాయి. పోలీస్‌స్టేషన్ వెనుక రోడ్డు, కూరగాయల మార్కెట్ రోడ్డు, శివాజీ పార్కు వద్ద నుండి బొడ్రాయి రహదారులపై వాహనాల రాకపోకలు ఆగిపోయాయి.

శుక్రవారం వారాంతపు సంతకు ఇవి ప్రధాన రహదారులు కావడంతో ప్రజలు, చిరువ్యాపారులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. విస్తరణ పేరుతో త్రవ్విన రోడ్లు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ప్రజలకు శాపంగా మారాయి. ప్రస్తుతం శ్రీనివాస కాలనీ నుండి వచ్చే వాహనాలు



శ్రీనివాస కాలనీ ప్రవేశం ద్వారం వద్ద రోడ్డుకు అడ్డంగా మట్టికుప్పలు

గాంధీచౌక్ మీదుగా చుట్టూ తిరిగి కూరగాయల మార్కెట్‌కు పోవలసి వస్తుంది. అంతేకాకుండా ఈమధ్య కురుస్తున్న అకాల వర్షాలు పలు చోట్ల కుంటలను తలపిస్తున్నాయి.

అందుకు అధికారుల నిర్లక్ష్య వైఖరియే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పట్టించుకుని రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు

## రూ.5లక్షలతో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**కొత్తూర్,మార్చి 14, ప్రభాతవార్త** :తిమ్మాపూర్‌లో రూ.5లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ ప్రారంభించారు. కొత్తూర్ మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ 3వ వార్డులో రూ.5లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. 3వ వార్డు కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ....పట్టణవాసులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలన్నదే మా ప్రధాన లక్ష్యమన్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో అండర్ డ్రైనేజ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరితగతిన వాటిని పూర్తిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మెన్ దోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, మాదారం నర్సింహాగౌడ్, సోమ్లానాయక్, అనితశ్రీనివాస్‌గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య,మాజీ ర్పంచ్ జనార్దన్‌రెడ్డి, పెద్దాపురం కృష్ణయ్య, నరసింహ,నాగరాజుగౌడ్, యాదయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## తెరవని ఆధార్ సెంట ర్ : ఇబ్బంది పడుతున్న జనాలు

-ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజుకుమార్‌గౌడ్



ఆధార్ సెంటర్ దగ్గర పడిగాపులు కాస్తున్న ప్రజలు

**దౌల్తాబాద్,మే 14,ప్రభాతవార్త:**వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో గల ఆధార్ సెంటర్ నిర్వాహకుల వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రజలు మధ్యాహ్నం 1 కావస్తున్న తెరవని వైనం,ప్రతి పథకానికి ఆధార్ అడుగుతున్న ప్రభుత్వాలు దాన్ని నిర్వహించడంలో మాత్రం విఫలం అవుతూ వేసవి కాలంలో చిన్న చిన్న పిల్లలను వేసుకొని తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది,కాబట్టి సమయానికి అనుకూలంగా ఆధార్ సెంటర్‌ను తెరిచి నిర్వహించాలని ఉన్నత అధికారులు స్పందించి ఇంకో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా..

..ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త:** అధైర్యపడొద్దు అండగా ఉంటామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రానికిచెందిన సి.ప్రకాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ, కుర్వ నర్సయ్య ఇద్దరు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను బుదవారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిపరామర్శించారు. సి,రాఘవేందర్‌రెడ్డిని, సి,శ్రీకాంత్‌రెడ్డిని ఓదార్చారు. ఎవరు కూడా అధైర్యపడొద్దని అండగా తాను ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంటపీసీసీ ప్రధానకార్యాదర్శి ధారాసింగ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్, మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, బుజ్జమ్మ, ఎక్బాల్, ఆనందచారీ, డివై నర్సిములు తదితరులు ఉన్నారు.

## దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రండి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన వెలిజర్ల గ్రామస్థులు



: ఎమ్మెల్యే శంకర్‌కు కరపత్రాన్ని అందజేస్తున్న వెలిజర్ల గ్రామస్థులు

**షాద్‌నగర్,ప్రభాతవార్త, (మే14)** :మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలోఈనెల 19న నిర్వహించే శివాలయ, రామాలయ, నవగ్రహాలు, నాగదేవతలు,బొడ్రాయి,పోతురాజువిగ్రహాలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాల్సిందిగా శివాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శంకర్‌ను ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో శివాలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మెన్ వాద్యాల సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మెన్ దొడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కావలి నర్సింలు, డిప్యూటీ సర్పంచ్ ఈరమోని రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మట్ట వెంకటేష్, సహాయ కోశాధికారి తుప్పరి కుమార్, గ్రామస్థులు తుప్పరి మల్లయ్య, కావలి జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణం



**కొత్తూర్, మార్చి 14, ప్రభాతవార్త** :వేద పండితుల పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్త అర్చకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణంతో మార్మోగిన వల్లభరావుపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో స్వామివారి 9వ వార్షికోత్సవం, నరసింహ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సోమవారం జరిగిన ప్రధాన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పురోహితుడు శ్రీఆంజనేయులు ఆధ్వర్యంలో వేదపండితులు శ్రీనరసింహారావుశర్మ, శ్రీచైతన్యశర్మల పర్యవేక్షణలో స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకున్నారు. కల్యాణం అనంతరం ఆలయ అర్చకుడు శ్రీఆంజనేయులు చేతులమీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించబడింది. భక్తులందరూ శ్రద్దగా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈఉత్సవాలు గ్రామంలోని ఆధ్యాత్మికతకు, భక్తిపరవశానికి నిదర్శంగా నిలిచాయి. ఇవి గ్రామంలో అనురాగ బంధాలను మరింత బలపర్చాయి. స్థానికులు పరిసర ప్రాంతాల భక్తులు పెద్దఎత్తున్న హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రమేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు, శివయ్య కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.